www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్తంభాద్రి భద్రాద్రి

మంగళవారం | 08 | జూలై | 2025 పేజీలు : 8


## చారిత్రాత్మక పోరాటాల ప్రాంతం అశ్వారావుపేట

- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



2 లో

# వైరాలో రెవెన్యూ లీల..!



-వారసత్వ భూమిని పరులకు కట్టబెట్టిన తహసీల్దార్
-బాధితులకు అధికారుల బెదిరింపు

**రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవ అన్నది పాత సామెత. రెవెన్యూ అధికారులు తలచుకుంటే భూమి ఎవరి సొంతమైనా అవుతుంది.** కావాల్సిందల్లా కాసులేనని ఇప్పటి నానుడి. కాసులకు కక్కుర్తి పడి భూ హక్కులను తారుమారు చేస్తున్నారు. ఆ క్రమంలోనే వైరా తహసీల్దార్ అనేక దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూమిని పరుల పరం చేశారు. ఈ భూ వివాదం న్యాయస్థానంలో ఉండగానే ఇతరులకు పట్టా చేసి చేతులు దులిపేసుకున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే చివరకు బాధితులనే బెదిరించే స్థాయికి వెళ్లారు. వైరా రెవెన్యూ లీలల్లో ఇది ఒకటి మచ్చుకు మాత్రమే. తోడే కొద్ది ఇక్కడ అవినీతి ఊట ఊరుతుంది.

-ప్రజాపక్షం/ఖమ్మం

2 లో

## ప్రజా సంక్షేమమే ప్రజాప్రభుత్వ లక్ష్యం

- డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనుల శంకుస్థాపనలో తుమ్మల



**ప్రజాపక్షం/భద్రాచలం :** ప్రజా సంక్షేమమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ, సహకార,చేనేత,జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అంబేద్కర్ సెంటర్ నుండి చర్ల రోడ్ వరకు రూ. 1కోటి 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులకు ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇది ప్రజల ప్రభుత్వమని, ప్రజల బాగోగుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తున్నట్లు తెలిపారు. శ్రీరాముడు నడయాడిన పుణ్యభూమి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, భద్రాచలాన్ని సుందరభద్రాద్రిగా తీర్చిదిద్ది రామభక్తులు మెచ్చుకునే విధంగా ప్రభుత్వం రూపొందిస్తుందన్నారు. అనంతరం రామాలయ మాడవీధుల పనుల్లో భాగంగా జరుగుతున్న తొలగింపులను మంత్రి పరిశీలించారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా ముందుకు సాగిపోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ డా.తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ ప్రాజెక్టు రాహుల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ,ఆర్‌డిఓ దామోదర్ రావు, మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మీ నారాయణ, బి వెంకటరెడ్డి, అరికెళ్ల తిరుపతిరావుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణి పట్ల ప్రజల్లో విశ్వాసం కల్పించాలి



-దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి
-కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రజావాణి పట్ల ప్రజల్లో విశ్వాసం కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, మండల స్థాయిలో అధిక సమస్యల పరిష్కారం కావాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డా॥ పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025 జనవరి నుండి ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న 185 ప్రజావాణి దరఖాస్తులను ఏడు రోజుల్లో పరిష్కరించాలన్నారు. ప్రజావాణి కార్యక్రమం పై ప్రజల్లో నమ్మకం కలిగించాలన్నారు. జిల్లా అధికారులు ప్రతి వారం మండల అధికారులతో ప్రజా వాణి దరఖాస్తుల పరిష్కారంపై సమీక్షించాలన్నారు. ప్రజావాణి కార్యక్రమం మండల స్థాయిలో సమర్థవంతంగా చేపట్టాలని ప్రజా సమస్యలు చాలా వరకు మండలం లోనే పరిష్కారం కావాలన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. సామూహిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతతో చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తూ అక్కడ ఉన్న గ్యాప్స్ గుర్తించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై ఫీడ్‌బ్యాక్ అందించాలన్నారు. ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల, వినోబా కాలనీ వాసులు సర్వే నెం. 147, 148, 149 లో భూదాన యజ్ఞ బోర్డు ఛైర్మన్ 2000 కుటుంబాలకు 100 గజాల చొప్పున ఇచ్చిన ప్రొసిడింగ్ సాధారణంగా 11 ఏళ్లుగా ఇండ్లు నిర్మించుకుని ఉంటున్నామని త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, ఇతర మౌలిక వసతులు కల్పించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని కానీ ఇంత వరకు ఏర్పాటు చేయలేదని తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. నేలకొండపల్లి మండలం

మిగతా 2లో..

# కమ్యూనిజానికి మరణం లేదు..



-తనికెళ్ల, కొణిజర్ల మండలానికి పూర్వ వైభవాన్ని తీసుకురావాలి
-ఎర్రజెండాలన్ని ఒక్కటైతే ఎర్రకోటవరకు వెళ్తుంది
-సిపిఐ కొణిజర్ల మండల మహాసభలో కూనంనేని


**ప్రజాపక్షం/కొణిజర్ల :** నదులకు ఒక దరిదాపు ఉంటుంది కాని సముద్రం కనుచూపుమేరకు కనిపిస్తుందని కమ్యూనిస్టుపార్టీకూడా సముద్రంలాంటిదని సముద్రానికి అంతం లేదు కమ్యూనిజానికి మరణంలేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివ రావు అన్నారు. మండల పరిదిలోని తనికెళ్లలో సిపిఐ 18వ మండల మహాసభ తనికెళ్ల గ్రామశాఖ కార్యదర్శి యాసా వెంకటేశ్వరరావు, స్వర్ణ రమేష్, కంపసాటి వెంకన్నల అధ్యక్షతన యాసా లక్ష్మీనరసింహారావు (పెద్దబ్బాయి) ప్రాంగణంలో సోమవారం ఘనంగా జరిగింది. తొలుత పార్టీ పతాకాన్ని సిపిఐ సీనియర్ నాయకులు వింజం గోపాలకృష్ణయ్య ఆవిష్కరించారు. అమరవీరులు స్థూపం వద్ద నివాళులుర్పించారు. ఈ మండల మహాసభకు ముఖ్యఅతిధిగా హాజరైన సాంబశివరావు ప్రసంగించారు. కొణిజర్ల మండలం, తనికెళ్ల గ్రామం దెబ్బతిన్నాయని అనుకుంటున్నారని దెబ్బతిన్న పులిలాగా ఎగిసిపడే సముద్ర కెరటంలాగ ఎర్రకెరటంలాగా పూర్వవైభాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. నాడు పేదప్రజల ధన మానరక్షణకోసం ఎంతో మంది త్యాగవీరులు తుపాకిచేతపట్టి అడవుల్లో

మిగతా 2లో..

# వైరాలో రెవెన్యూ లీలు..!

**ప్రజాపక్షం/ఖమ్మం :** వైరా రెవెన్యూ శాఖపై విమర్శలు వెల్లువెత్తుతున్నా ఉన్నతాధికారులు ఎందు కో మౌనమే సమాధానమన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. గతంలో ప్రభుత్వానికి చెందిన స్థలాన్ని ఆక్రమించిన వ్యవహారాన్ని వైరా తహసీల్దార్ కార్యాలయం బయటకు పొక్కనివ్వక పోగా ఉన్నతాధికారులు దానిపై వివరాలను అందజేయాలని కోరిన ఇంత వరకు అందజేయలేదు. అలా అవినీతి అలవాలమైన వైరా రెవెన్యూ కార్యాలయం మరో భూ బాగోతానికి తెర లేపింది. దశాబ్దాలుగా వారసత్వంగా వచ్చిన భూమి సాగు చేసుకుంటున్న వారిని కాదని వేరే వారికి పట్టా చేసి తమకు చట్టాలు చుట్టాలేనని చాటారు. వివరాల్లోకి వెళితే.. దండ్యాల ఆదినారాయణకు సోమవరం గ్రామ రెవెన్యూ పరిధిలోని 251/రూలో 1.10 ఎకరాల భూమి ఉంది. ఇందులో ఆదినారాయణ కుమార్తె సంధ్యకు 10 కుంటల భూమిని దాఖలు పరిచారు. ఆమె పట్టా కూడా పొందింది. మిగిలిన ఎకరం భూమి దండ్యాల ఆదినారాయణ వారసులకు చెందాల్సి ఉంది. ఆదినారాయణకు ముగ్గురు కుమారులు కాగా పెద్ద కుమారుడు శ్రీనివాసరావు మరణించాడు. ఈ వారసత్వ భూమిని తమకు దాఖలు పరచాలని ఆదనారాయణ కుటుంబ సభ్యులు వారసత్వ ధృవీకరణ పత్రం, ఇతర ఆధారాలను సమర్పించారు. ఆదినారాయణ పేర తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన పట్టాదారు పాసుపుస్తకం ఉండగా రెండేళ్ల క్రితం ఆదినారాయణ మరణించాడు. ఏమి జరిగిందో కానీ ఆదినారాయణ పొలం పక్కనే


తెలంగాణ ప్రభుత్వము
పట్టాదారు పాసు పుస్తకం
జిల్లా: ఖమ్మం | డివిజన్ : ఖమ్మం
మండలం: వైరా | గ్రామం : సోమవరం
పాస్ బుక్ నెం. : T26200010106
ఖాతా నెం. : 222
1. పట్టాదారు పేరు ఇంటిపేరుతో : దండ్యాల ఆదినారాయణ
2. తండ్రి/భర్తపేరు : పేరయ్య
3. స్త్రీ/పురుషుడు : Male
4. చిరునామా : సోమవరం
5. కులము : BC-D
6. ఆధార్ సంఖ్య : XXXXXXXX1825
7. పట్టాదారు సంతకం ఎడమ /కుడి చేతి వేలిముద్ర
01


తెలంగాణ ప్రభుత్వము
జిల్లా : ఖమ్మం | డివిజన్ : ఖమ్మం
మండలం : వైరా | గ్రామం : సోమవరం
వ్యవసాయ భూమి వివరములు తేది : 24-04-2018

| క్ర.సం. | సర్వే నెం./ సబ్ డివిజన్ నెం. | విస్తీర్ణము ఎ.గు. | భూమి పొందిన పద్ధతి | రిమార్కులు | తహశీల్దార్ సంతకం |
|---|---|---|---|---|---|
| 1 | 242రు | 0.1400 | అనువంశికము | పట్టా | |
| 2 | 251రూ | 1.1000 | అనువంశికము | పట్టా | |
| 3 | 1165/1 | 0.3300 | అనువంశికము | పట్టా | |
| 4 | 1242ఊ3 | 2.0000 | అనువంశికము | పట్టా | |
| పూర్తి విస్తీర్ణము | | 4.1700 | | | |

T26200010106

ఉన్న ఆరుగురికి ఒక్కొక్కరికి ఆరు కుంటల చొప్పున మొత్తం భూమిని తహసీల్దార్ కార్యాలయం రిజిస్ట్రేషన్ చేసి భూ హక్కులను కట్ట బెట్టింది. 50 ఏళ్లుగా ఆదినారాయణ స్వా ధీనంలో ఉండి వారే సాగు చేసుకుంటున్న భూమిని రెవెన్యూ అధికారులు ఎలా పట్టా చేశారంటే అధికారులు నీళ్లు నములుతున్నారు. పెద్ద మొత్తంలో చేతులు మారిన నేపథ్యంలోనే భూ హక్కులు కూడా మారాయన్న ఆరోపణలు వినవస్తున్నాయి. వాస్తవానికి పట్టాదారు మరణించి ఉంటే భూ హక్కులు మారాలంటే వారసులు సంబంధిత పత్రాలతో ఇతరులకు భూ హక్కులను తమ పేర మార్చుకుని ఆ తర్వాత నిబంధనలకు అనుగుణంగా బదిలీ చేయాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ ఇవేమి లేకుండానే భూ హక్కులు ఎలా మారాయన్నది కూడా ప్రశ్నార్థకమే. ఇక అ న్నింటికి మించి ఈ భూమికి సంబంధించి ఇరు వర్గాల మధ్య న్యాయస్థానంలో కేసు నడుస్తుంది. కేసు న్యాయస్థానం పరిధిలో ఉండగానే తహసీల్దార్ భూ హక్కులను మార్చడం శోచనీయం. ఇదిలా ఉండగా త మ భూమిని వేరే వారి పేర ఎలా చేస్తారని ఆదినారాయణ కుటుంబ స భ్యులు ప్రశ్నిస్తే అధికారులు వారిని బెదిరించే ప్రయత్నం చేస్తున్నారు. ఉ న్నతాధికారులు ఈ మొత్తం వ్యవహారంపై పూర్తి విచారణ జరిపితే వైరా రెవెన్యూ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి తంతు మొత్తం బహిర్గతమవుతుంది. తమ భూమిని తమకు స్వాధీనపర్చాలని కోరుతున్నారు.

# కమ్యూనిజానికి మరణం లేదు..





(మొదటిపేజీ తరువాయి)

తలదాచుకొని పోరాటాలు చేశారని త్యాగవీరులు నిర్మించిన పార్టీని కాపాడుకోవల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. కమ్యూనిస్టుపార్టీ జెండా మోయడం అంటే ఒక అదృష్టం అని ధైర్యం, త్యాగగుణంలేనివాడు. తోటివాడికి సహాయం చేద్దామనే మంచి గుణంలేనివాడు కమ్యూనిస్టుగా పనికి రాడని అన్నారు. పిరికివాడు రోజూ చస్తూనే ఉంటాడని ధైర్యవంతుడు చనిపోయికూడా బతుకుతాడని అన్నారు. కమ్యూనిస్టులు 1951 వరకు అడవుల్లోనే ఉన్నారని తెలంగాణ సాయుధపోరాటంలో 5వేల మంది కమ్యూనిస్టులు మరణించారని తెలిపారు. 1952లో పిడిఎఫ్ పేరుతో పోటీచేసి అనేక స్థానాలు గెలుచుకున్నామని వివరించారు. బిజెపికి సిద్ధాంతంలేదని మతాన్నిఅడ్డంపెట్టుకొని రాజకీయం చేస్తోందని విమర్శించారు. దేశసంపదను ఆదాని, అంబానికి ప్రధాని నరేంద్ర మోడి దోచిపెడుతున్నాడని వారిద్దరి చేతిలో 60 శాతం సంపద ఉన్నదని చట్టాలు వారికి చుట్టాలుగా మారాయని విమర్శించారు. ప్రధాని నరేంద్రమోడి ఆదాని, అంబానికి కాపలాకాస్తుంటే పేదలకోసం కమ్యూనిస్టులు కాపలాకాస్తున్నారని అన్నారు. ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా మొదటమాట్లాడిందే మనమేనని స్పష్టం చేశారు. అడవుల్లో ఉన్నవారిని చంపుతున్నారని ఎర్రజెండాలన్ని ఒక్కటైతే మరింత ఎరుపెక్కి ఎర్రకోట వరకు వెళ్తుందని అన్నారు. పార్లమెంట్, అసెంబ్లీలో ఉండాల్సిన వాళ్లు రోడ్లుమీద జైళ్లలో ఉండాల్సిన వాళ్లు పార్లమెంట్, అసెంబ్లీలో ఉంటున్నారని అన్నారు. కమ్యూనిస్టుపార్టీ ఓట్లతో గెలిచిన కాంగ్రేస్ పార్టీ సిపిఐ పార్టీ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని బిఆర్‌ఎస్ చేసిన పనులే కాంగ్రేస్ చేస్తే పిచ్చివేషాలు వేస్తే శంకరగిరి మాన్యాలు పట్టాల్సి వస్తోందని హెచ్చరించారు. జాతీయసమితి సభ్యులు బాగం హేమంతురావు మాట్లాడుతు కమ్యూనిస్టుపార్టీకి ఎప్పటికి ప్రజల్లో ఆదరణ తగ్గలేదని మొన్న ఎన్నికల్లో తప్ప అంతకుముందు పోటీచేసిన ఎన్నికల్లో వైరా నియోజకవర్గంలో 38 వేల ఓట్లు వచ్చాయని అన్నారు. కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యేగా గెలవడంతో ఎంతో మంది తమ సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో మాట్లాడాలని వస్తున్నారని దీనినిబట్టి కమ్యూనిస్టులమాత్రమే అసెంబ్లీలో ప్రజాసమస్యలగురించి గళమెత్తుతారని ప్రజలు నమ్ముతున్నారని స్పష్టంచేశారు. నరేంద్ర మోడి నల్లచట్టాలు రద్దు చేయడం కోసం 750 మంది రైతులు ప్రాణత్యాగం చేశారని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చి ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండాను అమలు చేసేందుకు మోడి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతు ప్రజాసంఘాలు లేకుండా పార్టీ బలోపేతం కాదని ప్రజాసంఘాలను బలోపేతం చేయాలని అన్నారు. ఈనెల 19,20 తేదీల్లో మధిరపట్టణంలో పార్టీ జిల్లా మహాసభలు జరుగుతాయని, ఆగష్టులో 19 నుంచి 23 వరకు రాష్ట్ర మహాసభలు మేడ్చెల్ జిల్లాలో జరుగుతాయని, జాతీయ మహాసభలు సెప్టెంబర్‌లో ఛత్తీస్‌ఘడ్‌లో జరుగుతాయని అన్నారు. గ్రామశాఖలనుంచి మండలస్థాయి శాఖలను పూర్తిచేసుకొని పార్టీ నిభంధనల ప్రకారం మహాసభలు నిర్ణయించుకొని ప్రజాస్వామ్య ఇతంగా నాయకత్వాన్ని ఎంపిక చేసుకునే సాంప్రదాయం భారతకమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా పార్టీలకే ఉందని తెలిపారు. ఈ మహాసభలో సిపిఐ వైరానియోజకవర్గ ఇన్‌చార్జ్ సభ్యులు యర్రా బాబు, రాష్ట్రసమితి నాయకులు జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా రైతుసంఘం అధ్యక్షుడు దొండపాటి రమేష్, వ్యవసాయకార్మికసంఘం జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు, మహిళాసంఘం నాయకురాలు తాటి నిర్మల, రైతుసంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్ర బాబు, జిల్లా నాయకులు పివిరావు, వేములకొండ రమేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రాత్మక పోరాటాల ప్రాంతం అశ్వారావుపేట

**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** జిల్లా కమ్యూనిస్టు పార్టీ 3వ మహాసభలు చరిత్రాత్మక పోరాటాల ప్రాంతమైన అశ్వారావుపేటలో నిర్వహించటం ఎంతో చరిత్రాత్మమైందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబిర్ పాషా అన్నారు. సోమవారం స్థానిక మియాజాని భవన్‌లో మండల నియోజకవర్గం ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం ఒగ్గెల అర్జున్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామాలకు కేంద్ర బిందువైన అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో పార్టీ జిల్లా మూడవ మహాసభలు నిర్వహించుకోవటం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందన్నారు. పార్టీ ఆవిర్భావించి 2026కు వందేళ్లు పూర్తవతుందన్నారు. ఈ సమయంలో ఈ ప్రాంతంలో ఈ నెల 26, 27తేదీల్లో మహాసభలను నిర్వహించుకోవటం ఈ ప్రాంతానికి జిల్లా సమగ్రాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. జిల్లాలో పదేళ్ల కాలంలో నూతనంగా ఏర్పడ్డ జిల్లా సమగ్రాభివృద్ధి కోసం అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. భూ సమస్య ప్రధానంగా ఈ జిల్లాలో ఎన్నో పోరాటాలు నిర్వహించి అనేక మందికి సాగు భూములు ఇప్పించిన ఘనత కమ్యూనిస్టు పార్టీకే ఉందన్నారు. గిరిజన, గిరిజినేతర చేతుల్లో ఉన్న భూములకు భద్రత కల్పించామన్నారు. పోడు భూములు సాగు చేసుకుంటున్న వారికి హక్కు పత్రాలు ఇవ్వాలని మిల్టింట్ పోరాటాలు నిర్వహించిన చత్రిత సిపిఐదన్నారు. జిల్లా సాగునీటి రంగాల అభివృద్ధి కోసం పోరాటాలు చేయటం జరిగిందన్నారు. దశాబ్ధాల చరిత్ర ఈ ప్రాంతంలో సిపిఐకి ఉందన్నారు. జిల్లా రైతాంగం పడుతున్న ఇబ్బందులను గోదావరి జలాలను జిల్లాకు మళ్లించాలని ఈ ప్రాంత భూములు సస్యశ్యామలం చేసేందుకు నిరంతర పోరాటాలు చేసిన చరిత్ర కూడా సిపిఐకే ఉందన్నారు. జిల్లాలో కార్మిక వర్గాల కోసం సింగరేణి, కెటిపిఎస్, బిఎల్ హెవి వాటర్ ప్లాంట్, నవభారత్ తదితర ప్రభుత్వ రంగ సంస్థల స్థాపన కోసం ఎనలేని కృషి సిపిఐ ఆధ్వర్యంలో చేస్తుందన్నారు. లక్షలాదిగా ఉన్న అసంఘటిత కార్మిక వర్గానికి, వ్యవసాయ కార్మికులు, రైతులు, యోజన, విద్యార్థులు, మహిళలను సమైక్యపర్చి సమరశీల పోరాటాలను నిర్వహించటం జగిందన్నారు. రాబోయే రోజుల్లో ఈ మహాసభల్లో జిల్లా సమగ్రాభివృద్ధి కోసం, పేద, మధ్య, కార్మిక, కర్షకుల కోసం అనేక పోరాటాలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా మహాసభల నిర్వహణ కోసం పలు కమిటీలను ఏర్పాటు చేశారు. జిల్లా మహాసభలు భద్రాచలం రోడ్డులోని శ్రీశ్రీ కల్యాణ మండపంలో రెండు రోజుల పాటు జరుగుతుందని, ఈ మహాసభలకు ఆలిండియా కార్యదర్శి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర ముఖ్య నేతలు, నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సయ్యద్ సలీం, జిల్లా కౌన్సిల్ సభ్యులు ప్రసాద్, గన్నిన రామకృష్ణ, దమ్మపేట మండల కార్యదర్శి భిక్షం, ఎఐటియుసి అధ్యక్షులు పటాన్ జలాల్, టౌన్ కార్యదర్శి నూకవరపు విజయ్,మహిళా కార్యకర్తలు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణి పట్ల ప్రజల్లో విశ్వాసం కల్పించాలి

(మొదటిపేజీ తరువాయి)

బుద్దారం గ్రామానికి చెందిన పర్వత నాగమణి తన కుమారుడు ఆరవ తరగతి చదువుతున్నాడని నాయకన్‌గూడెం గురుకులంలో సీటు ఇప్పించాలని దరఖాస్తు చేశాడు. కొణిజర్ల మండలం అన్నవరం గ్రామానికి చెందిన చల్లా తిరుపతమ్మ తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని దరఖాస్తు చేశారు. ఖమ్మం నగరానికి చెందిన మల్లేశ్వరి తాను పిజి డిప్లొమా కంప్యూటర్ చేశానని ప్రభుత్వ పాఠశాలలో కాంట్రాక్ట్ పద్ధతిన కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేశానని తనకు ఉపాధి చూపించాలని దరఖాస్తు చేశారు. వైరా మండలం గండగలపాడు గ్రామ ప్రజలు జాతీయ రహదారి వల్ల భూములు కోల్పోయిన రైతులకు మిగిలిన భూములకు వెళ్లేందుకు మార్గం లేదని సర్వీస్ రోడ్డు, పంట కాలువలు ఇప్పించాలని దరఖాస్తు చేశారు. చింతకాని మండలం రైల్వే కాలనీ వాసులు నూతన పంచాయతీ కార్యాలయం భవనం రోడ్డు పక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో నిర్మించాలని ప్రైవేటు స్థలం సేకరించవద్దని కోరుతూ దరఖాస్తు చేశారు. సంబంధిత దరఖాస్తులను పరిష్కరించి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఎ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నగర కార్యదర్శిగా ఎస్‌కె జానిమియా



**ప్రజాపక్షం/ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర కార్యదర్శిగా ఎస్‌కె జానిమియాను ఎన్నుకున్నారు. ఆదివారం సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో జరిగిన మహాసభలో ఎస్‌కె జానిమియా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సిపిఐ నగర సమితి ఎన్నికతో పాటు 11 మందితో నగర కార్యదర్శి వర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జానిమియా మాట్లాడుతూ నగరంలో కమ్యూనిస్టు పార్టీ విస్తృతికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వనున్నట్లు ఆయన తెలిపారు. శత వసంతాల ముగింపు సభ ఖమ్మంలో జరగనున్న నేపథ్యంలో దాని విజయవంతం కోసం కృషి చేస్తామన్నారు. సంక్షేమ పథకాలు పేదల దరి చేరేందుకు కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో కృషి చేస్తామని ఆయన తెలిపారు. తాను ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర, జిల్లా, నగర సమితి సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సిపిఐ కొణిజర్ల మండల కార్యదర్శిగా గడల భాస్కర్‌రావు



**ప్రజాపక్షం/కొణిజర్ల :** ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని సిపిఐ కొణిజర్ల మండల నూతన కార్యదర్శి గడల భాస్కర్‌రావు అన్నారు. సిపిఐ కొణిజర్ల 18వ మండల మహాసభ తనికెళ్లలో యాసా లక్ష్మీ నరసింహారావు ప్రాంగణంలో సోమవారం జరిగింది. ఈ మహాసభలో మండల కార్యదర్శిగా గడల భాస్కర్‌రావు, సహాయ కార్యదర్శులుగా మునిగె కోటేశ్వరరావు, స్వర్ణ రమేష్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు తోపాటు 17 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఉపాధ్యాయవృత్తినుంచి ఇటీవలే పదవీవిరమణ పొందిన తనపట్ల నమ్మకంతో పార్టీ కార్యదర్శిపదవిని కట్టబెట్టారని ఆనమ్మకాన్ని వమ్ముచేయనని అన్నారు. పార్టీ అభివృద్ధికి అందరు సహకరించాలని అందరిని కలుపుకొని పోయేందుకు ప్రయత్నిస్తానని అన్నారు.

# ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై అవగాహన కల్పించాలి

**- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** తెలంగాణ ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై తెలంగాన ఓపెన్ స్కూల్ సొసైటీ రూపొందించిన సమగ్ర సమాచార సంపుటిక (బుక్ లెట్)ను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డా॥పి.శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనివార్య కారణాల వల్ల చదువు మధ్యలో నిలిపివేసిన వారికి మరో అవకాశం కల్పిస్తూ పదవ తరగతి, ఇంటర్ పూర్తి చేసేలా తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పని చేస్తుందన్నారు. 14 ఏళ్లు వయస్సు నిండిన వారికి ఓపెన్ స్కూల్ పదవ తరగతి, 15 ఏళ్లు నిండిన వారికి ఓపెన్ ఇంటర్ అడ్మిషన్ లభిస్తుందన్నారు. ఓపెన్ స్కూల్ నందు తరగతులు సెలవు దినాల్లో ఉంటాయని రెగ్యులర్‌గా బయట పనులు చేసుకుంటూ చదువుకోవచ్చునని తెలిపారు. పదవ తరగతి ఫీజు రూ. 1500, ఇంటర్‌కు రూ. 1800 ఉంటుందని తెలిపారు. పాఠ్యపుస్తకాలను అందించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ జిల్లా కో ఆర్డినేటర్ మద్దినేని పాపారావు, అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి అనిల్, సూపరింటెండెంట్ చావా శ్రీనివాసరావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నగరాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం దశలవారీ ఆందోళనలు

**-సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి**
**- సిపిఐ నగర సమితి సమావేశంలో ఎస్‌కె జానిమియా**




**ప్రజాపక్షం/ఖమ్మం :** ఖమ్మం నగర అభివృద్ధికి నగరంలో ప్రజా సమస్యల పరిష్కారానికి దశల వారీ పోరాటాలు నిర్వహించనున్నట్లు సిపిఐ నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా తెలిపారు. నూతనంగా ఎన్నికైన సిపిఐ నగర సమితి కార్యదర్శి వర్గ సమావేశం సోమవారం స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో జరిగింది. సమావేశంలో నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా మాట్లాడుతూ ఖమ్మం నగరం శర వేగంగా విస్తరించినందున ట్రాఫిక్ సమస్యతో పాటు మౌలిక వసతుల కల్పన ఇబ్బందికరంగా మారిందన్నారు. నగరంలో వైరా రోడ్డులో ఫ్లైఓవర్ నిర్మించి ట్రాఫిక్‌కు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. మున్నేటి వరదలను దృష్టిలో ఉంచుకుని నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్స్‌కు సంబంధించి సాంకేతికంగా ఆలోచన చేయకపోతే మరో రూపంలో ముంపు ఎదురయ్యే ప్రమాదం ఉందన్నారు. నగరం తూర్పు నుంచి పడమటికి సగ భాగం వాలి ఉన్నందున మున్నేటికి వర్షపు నీరు చేరుతుందని ఈ వరద యధేచ్ఛగా మున్నేటిలో చేరే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి జీవనోపాధి కోసం వేల సంఖ్యలో పేదలు నగరానికి చేరుకున్నారని వారికి నివాస స్థలాల సమస్యకు పరిష్కారం చూపాలని జానిమియా డిమాండ్ చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో నగరంలో పేదలకు ప్రభుత్వ భూముల్లో నివాస స్థలాలు కల్పించాలని దశల వారీ ఆందోళనలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలని అందుకు గాను మరో ఫిల్టర్ బెడ్ నిర్మాణం చేపట్టాలని సిపిఐ డిమాండ్ చేస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక విధానాలకు నిరసనగా ఈనెల తొమ్మిదిన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని జానిమియా కోరారు. ఈ సమావేశంలో పోటు కళావతి, బిజి క్లెమెంట్, మేకల శ్రీనివాసరావు, సాంబశివరెడ్డి, శశిధర్, ఏనుగు గాంధీ, నానబాల రామకృష్ణ, వరదా నర్సింహారావు, పీట్ల కృష్ణమూర్తి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ బకాయిలు చెల్లించండి

**-కలెక్టర్‌కు పింఛన్‌దారుల వినతి**



**ప్రజాపక్షం/ఖమ్మం :** ఉద్యోగ బాధ్యతల నుంచి విరమణ పొంది నెలలు గడిచినా బకాయిల చెల్లింపులు జరగలేదని తక్షణం బకాయిలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పింఛన్‌దారులు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి సామూహిక వినతి పత్రం అందజేశారు. సోమవారం గ్రీవెన్స్‌డే సందర్భంగా పెద్ద సంఖ్యలో కలెక్టరేట్‌కు చేరుకున్న పింఛన్‌దారులు ఉద్యోగ విరమణ అనంతరం తమకు రావాల్సిన గ్రాట్యూటీ, జిపిఎఫ్, లివ్ ఎన్ క్యాష్‌మెంట్, కమ్యూటేషన్, టిఎస్‌జిఎల్‌ఐ తదతర మొత్తాలను చెల్లించడం లేదని వారు వినతి పత్రంలో తెలిపారు. అవి రాక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని ఇదే వేదనతో ఉద్యోగ విరమణ చేసిన కొందరు తనువు చాలించారని వినతి పత్రంలో పేర్కొన్నారు. గతంలో ఉద్యోగ విరమణ పొందిన వెంటనే పైన పేర్కొన్న మొత్తాన్ని అందజేసేవారని కానీ ఇప్పుడు ఏడాది గడిచినా అందించడం లేదని దీని వల్ల పిల్లల వివాహాలు, స్థిర నివాసం ఇతర ఆర్థిక అవసరాలు నెరవేర్చుకోలేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. వెంటనే ఉద్యోగ విరమణ పొందిన వారి బకాయిలను చెల్లించేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పరిశ పుల్లయ్య, రాయల రవి కుమార్, సంఘ బాధ్యులు ఐవి భాస్కరాచారి, పి. వీరభద్రరావు, వి. మేరీ ఏసుపాదం, జి. లక్ష్మి సుజాత, ఎండి మహబూబ్ అలీఖాన్, ఎస్‌కె మహ్మద్ హుస్సేన్, కె. నాగప్రసాద్, జి. కృష్ణారావు, తాడి అంజలి, కె. అన్నమ్మ, ఎం. నారాయణ, పివిఆర్‌కెవి ప్రసాదరావు పాల్గొన్నారు.

# ప్రజల జీవన ప్రమాణాల మార్పునకు నాంది పలికింది ఎర్రజెండానే..

**ప్రజాపక్షం/ మధిర :** దోపిడి, అణిచివేతకు గురవుతున్న పల్లె, పట్టణ ప్రజల జీవన ప్రమాణాల మార్పుకు నాంది పలికి ఆధునికత వైపు నడిపించింది ఎర్రజెండానేనని సిపిఐ మధిర పట్టణ కార్యదర్శి బెజవాడ రవిబాబు, మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అన్నారు. సిపిఐ మహాసభల్లో భాగంగా మండల పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ మధిర మండల కార్యదర్శిగా మడుపల్లికి చెందిన ఊట్ల కొండలరావును, పట్టణ కార్యదర్శిగా బెజవాడ రవిబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు 17మంది మండల కార్యవర్గ సభ్యులు, 35మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బెజవాడ రవిబాబు, ఊట్ల కొండలరావు మాట్లాడుతూ అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని తెలిపారు. అన్యాయం, దోపిడి, అణిచివేతలున్నంత కాలం ఎర్రజెండా ఉంటుందని స్పష్టం చేశారు. పేదల పక్షాన నిలబడి అనేక భూపోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వహించి వేలాది ఎకరాలను పేదలకు పంచి బతుకు దారి చూపిందని, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేసిందని తెలిపారు. ఆ పోరాటాల ఫలితంగానే గ్రామీణ, పట్టణ ప్రజలు కమ్యూనిస్టు పార్టీకి బలమయ్యారన్నారు. జూలై 19, 20 తేదీల్లో సిపిఐ ఖమ్మం జిల్లా 23వ మహాసభ మధిరలో జరుగుతుందని, ఈ మహాసభల కరపత్రాలు ప్రజలకు పంచి ఆర్థిక సహాయ సహకారాలు తీసుకుని ప్రజలను భాగస్వామ్యులను చేసి మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**ప్రజాపక్షం/ మధిర :** రైతును రాజు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పెద్దపీట వేసిందని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు అన్నారు. సోమవారం మధిర మార్కెట్ యార్డ్ నందు మిర్చి కొనగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కొనుగోళ్లలో జెండా పాటగా కాలసాని లక్ష్మీపతి అనే రైతు పండించిన 118 బస్తాల తేజ రకం మిర్చి రూ.13, 200లతో కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క చొరవతో మధిర మార్కెట్ రెగ్యూలర్ మార్కెట్‌గా చేస్తామన్నారు. అలాగే ప్రజా ప్రభుత్వంలో వరి సన్నరకం ధాన్యానికి రూ.500 బోనస్, రైతు రుణమాఫీ, సాగు పెట్టుబడి కోసం రైతు భరోసా ఎకరానికి రూ.12వేలు అందచేస్తుందన్నారు. రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు సిబ్బంది, వ్యవసాయశాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# పనిగంటల పెంపు జీవో జారీ అమానుషం



**ప్రజాపక్షం/మధిర :** కాంగ్రెస్ ప్రభుత్వం పనిగంటల పెంపు జీవో 282 జారీ చేయటం అమానుషమని, జీవోను వెంటనే రద్దు చేయాలని సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు డిమాండ్ చేశారు. సోమవారం మధిర భగత్ సింగ్ సెంటర్ నందు జీవో కాపీలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నర్సింహారావు, మందా సైదులు, పార్టీ డివిజన్ నాయకులు పాపినేని రామనర్సయ్య, పార్టీ పట్టణ కార్యదర్శి పడకంటి మురళీ, తేలపోలు రాధాకృష్ణ, ఊట్ల శంక్రరావు, నాయుడు శ్రీరాములు, ధనలక్ష్మి , వెంకట్రావు, పుచ్చకాయల కిషోర్, అప్పన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు లాభదాయకం



**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** ప్రస్తుత పరిస్థితుల్లో ఆయిల్ పామ్ పంట లాభదాయకమని మధిర ఉద్యాన అధికారి ఎ.విష్ణు, వ్యవసాయ అధికారి సాయిదీక్షిత్, ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ రామకృష్ణ తెలిపారు. సోమవారం మండలంలోని సిద్ధినేనిగూడెం గ్రామంలో రైతు సూరంశెట్టి కిషోర్ భూమిలో చేపట్టిన ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు లాభదాయకమని, ఒకసారి నాటితే 30 సంవత్సరాల వరకు ఆదాయాన్ని ఇచ్చే పంట అని, కోతుల నుండి ప్రకృతి వైపరీత్యాల నుండి హాని లేని పంట అని, చీడపీడలు తక్కువగా ఆశించే పంట అని, మార్కెటింగ్ సౌకర్యం ఉన్న పంట అని తెలిపారు. ప్రభుత్వం రూ.200 విలువ గల మొక్కని రాయితీ మీద రూ.20కే ఇవ్వడం జరుగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు, రైతులు పాల్గొన్నారు.

# ముష్టికుంట్లలో అనవాయితీగా పీర్ల పండుగ



**ప్రజాపక్షం/బోనకల్:** మండలంలోని ముష్టికుంట్లలో మత సామరస్యానికి ప్రతీకగా పీర్లపండుగను హిందూ, ముస్లింలు సోదరభావంతో చివరి రోజున అత్యంతవైభవంగా సోమవారం జరుపుకున్నారు. గ్రామంలో ఇంత వైభవంగా నిర్వహించే పండుగను చూడడానికి చుట్టుపక్కల గ్రామ పక్కల గ్రామస్తులే కాకుండా బంధువులు సైతం హాజరవుతుంటారు. దీంతో గ్రామంలో వారం రోజుల పాటు పండుగ వాతావరణం నెలకొంటుంది. ప్రతి ఏడాది ఆనవాయితీగా గ్రామస్తులంతా ఏకమై గ్రామ నడిబొడ్డున ఉన్న పీర్లకొట్టంలో 10 పీర్లను ప్రతిష్టించారు. డప్పు చప్పుళ్ల మధ్య పీర్లను ఊరిగింపుగా గ్రామంలో తిరుగుతూ ఊదు, దట్టీలు, మలీద ముద్దలు, బెల్లం, కానుకలు సమర్పించుకొని భక్తులు మొక్కలు చెల్లించుకుంటారు. ఉత్సవాల ముగింపు రోజున ఏలాంటి బేదాభిప్రాయాలు లేకుండా కులమతాలు అతీతంగా జనజాతరలా కొనసాగింది. పీర్ల పండుగ కార్యక్రమాన్ని షేక్ బాబు, పండగ నాగేశ్వరరావు, దారగాని కొండలు, పండగ సుబ్బారావు, గురుప్రసాద్, నరేష్, సాంబయ్య తదితరులు పాల్గొన్ని నిర్వహించారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/ బోనకల్ :** మండల కేంద్రం బోనకల్‌లో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీకాలనీలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు బిపి నాయక్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధనకు ఎమ్మార్పీఎస్ మూడు దశాబ్ధాల అవిశ్రాంత కృషి ప్రశంసనీయమన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ దండోరా ఉద్యమం బడుగు జనాన్ని సమీకరించి చైతన్యం నింపిన తీరు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మంద కృష్ణ జన్మదినం సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సమాజాన్ని ఆలోచింపజేసేదే సాహిత్యం




**-ఒకే వేదికపై మూడు పుస్తకాల ఆవిష్కరణ**

**ప్రజాపక్షం/ఖమ్మం :** సమాజాన్ని ఆలోచింపజేసేదే సాహిత్యమని ఆ దిశగా విస్తృత స్థాయిలో సాహిత్యం వెలువడాల్సి ఉందని పలువురు కవులు, వక్తలు పేర్కొన్నారు. ప్రముఖ కవి ఏనుగు కిషోర్‌బాబు రచించిన అడ్డుగోడలు కథా సంకలనం, నడుస్తున్న చరిత్ర అనే కవితా సంకలనం, కిషోర శతకం అనే మూడు పుస్తకాల ఆవిష్కరణ సభ సోమవారం స్థానిక జెడ్పి మీటింగ్ హాల్‌లో జరిగింది. నడుస్తున్న చరిత్రను మాజీ శాసన సభ్యులు కొండబాల కోటేశ్వరరావు ఆవిష్కరించగా అడ్డుగోడలు పుస్తకాన్ని ప్రముఖ కవి, సీనియర్ జర్నలిస్టు ప్రసేన్ ఆవిష్కరించారు. కిషోర శతకం పుస్తకాన్ని ప్రముఖ కవి, విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసేన్ అధ్యక్షతన జరిగిన సభలో కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ సమాజాన్ని ఆలోచింపజేసేదే సరైన సాహిత్యమని అటువంటి సాహిత్యం రావాల్సిన అవసరం ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతైనా ఉందన్నారు. కిషోర్‌బాబు తన రచనల ద్వారా సమాజాన్ని ఆలోచింపజేశారని, విభిన్న కోణాల్లో తన రచనల ద్వారా భావాలను వ్యక్తం చేశారన్నారు. మారిన ప్రజల ఆలోచనలను పొందుపర్చడంతో పాటు గత కాలపు గ్రామీణ వాతావరణాన్ని సైతం గుర్తుకు తెచ్చారని కొండబాల తెలిపారు. కవి మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యం కిషోర్ పుస్తకాల్లో కనిపించిందని సామాన్య వ్యవహారాల దగ్గర నుంచి పార్లమెంటు జరుగుతున్న తీరు వరకు నిర్భయంగా వాస్తవాన్ని వెల్లడించారన్నారు. సమాజంలో వచ్చిన మార్పును సువిశిత పరిశీలన చేసిన కిషోర్‌బాబు వైవాహిక జీవితాలు, అప్పులు, మారిన జీవనశైలి, రాజకీయ నేతల్లో వచ్చిన మార్పులు తద్వారా నెలకొన్న పరిణామాలు ఇలా ప్రతి విషయాన్ని విశదీకరించి అటు గద్యం, పద్యంలోనూ వివరించారని తెలిపారు. ప్రసేన్ మాట్లాడుతూ తిరుమలేశుడు మకుటంగా రాసిన కిషోర శతకంలో వాస్తవాలను వెల్లడించారని పేరుకు తిరుమలేశుని పేరుతో భక్తి స్ఫూరించిన వాస్తవికత కవితల్లో చోటు చేసుకుందన్నారు. భౌతిక విషయాలనే కథా వస్తువుగా తీసుకుని మలిచిన తీరు ప్రశంసనీయమన్నారు. సభలో కవి కిషోర్‌బాబు మాట్లాడుతూ చిన్నతనం నుంచే రాయడం అలవర్చుకున్నానని సామాజిక విషయాలపైన నా స్పందనను తెలియజేశానని వాటికి అక్షర రూపం ఇచ్చి పుస్తక రూపంలోకి తీసుకు రావడం జరిగిందన్నారు. తొలి పుస్తకాన్ని కిషోర్‌బాబు మాతృమూర్తి ఝాన్సీకి అందించగా పుస్తక పరిచయాన్ని జనార్ధనసూరి నిర్వర్తించారు. సభలో ప్రముఖ కవి లెనిన్ శ్రీనివాస్ ప్రస్తుత పరిస్థితులు, వస్తున్న సాహిత్యం అభినందనీయమని పాఠకుల సంఖ్య తగ్గిందని భావించవద్దని మంచి పుస్తకాలకు, సాహిత్యానికి ఎప్పటికీ ఆదరణ కొనసాగుతుందన్నారు. ఈ సభలో కెసిపి సిమెంట్ మేనేజర్ వజ్జా మధుసూదన్, తల్లాడ ఎంపిడివో ఏనుగు సురేష్‌బాబు, పలువురు కవులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుకు స్పందించిన కలెక్టర్

**-అల్లిపురంలో డబుల్ బెడ్‌రూం ఇల్లు కేటాయింపు**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రజావాణిలో అందించిన దరఖాస్తుకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వెంటనే స్పందించి లబ్దిదారునికి డబుల్ బెడ్‌రూం ఇల్లు కేటాయించి సమస్యను పరిష్కరించారు. ఖమ్మం ముస్తఫానగర్‌కు చెందిన తుపాకుల శైలజకు 2022లో వైఎస్ఆర్ కాలనీలో నిర్మించిన డబుల్‌బెడ్ రూం ఇల్లు మంజూరైంది. ఆ సమయంలో శైలజ అనారోగ్య కారణాల వల్ల ఇల్లు తీసుకోలేకపోయానని తమకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం బాధితులు ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్నారు. వెంటనే స్పందించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్‌కు సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం అర్బన్ పరిధిలోని అల్లిపురం నందు నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు (డబుల్ బెడ్‌రూం ఇండ్లలో)డి3 బ్లాక్‌లో జి1 ఇంటిని తుపాకుల శైలజకు కేటాయించారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ ఇందిరమ్మ ఇంటి ధృవపత్రాలను తుపాకుల శైలజ దంపతులకు అందజేశారు. ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించిన రోజే సమస్య పరిష్కారమై డబుల్ బెడ్‌రూం ఇల్లు కేటాయించినందుకు లబ్దిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కలెక్టర్‌కు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధితో జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని, నిబంధనల మేరకు ఉన్న ప్రతి దరఖాస్తును పరిష్కరిస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

# 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి కొండపర్తి**



**ప్రజాపక్షం/చింతకాని :** కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఈనెల9న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐకేఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు పిలుపునిచ్చారు. సోమవారం చింతకాని మండల ఏఐకేఎస్ మండలకమిటీ సమావేశం దొబ్బల వెంగళరావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో కొండపర్తి గోవిందరావు మాట్లాడుతూ దేశంలో ప్రస్తుతం కార్పొరేట్ అనుకూల కార్మి, కర్షక వ్యతిరేక ప్రభుత్వం నడుస్తుందన్నారు. ఎన్నికలకు ముందు మూడు వ్యవసా నల్లచట్టాలపై తప్పుతెలుసుకున్నామని వాటిని రద్దుచేస్తామన్న మోడీ ఇంత వరకు వాటిని రదు చేయలేదన్నారు. వందేళ్లు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కుల చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించి తీసుకురావడంలో మోడీ ఆంతర్యం ఏమిటో అర్దమవుతుందన్నారు.సమగ్ర ఖర్చులప్రాతిపాదిక రైతులు పండించే పంటలన్నింటికీ కనీస మద్దతు ధర నిర్ణయించాలని స్వామినాధన్ కమీషన్ సిఫారసులను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్‌లను పూర్తిగా రద్దుచేసి వాటి స్థానంలో గతంలో కార్మికులు పోరాడి సాధించుకన్న 44 చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈనెల తొమ్మిదిన జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐకేఎస్ జిల్లా నాయకులు వేపూరి రవీంద్రబాబు, పావులూరి మల్లిఖార్జునరావు, వ్యకాస జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి ఏసు,రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూచిపుడి రవి,, మండల అధ్యక్షుడు దొబ్బల వెంగళరావు, కార్యదర్శి పదిమల వెంకటనర్సయ్య, సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శి మార్గం శ్రీను, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు గోగుల ఆది, ఏఐవైఎఫ్ జిల్లా కోశాధికారి కొల్లి రవి, వ్యాకస జిల్లా సహాయ కార్యదర్శి సింగారపు సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు కొండపర్తి బాలాజీ, సారిక వెంకటనర్సయ్య, బొడ్డు కొండలరావు, సింగారపు రామలింగం, అనిల్, శ్రీను, పుల్లయ్య, రాంబాబు, కన్నెబోయిన నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/చింతకాని :** రైతు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా కృషి చేయాలని సిపిఐ చింతకాని మండల పార్టీ చింతకాని నూతన తహసీల్దార్ కరుణాకర్ రెడ్డి ని కోరింది. సోమవారం సిపిఐ చింతకాని మండల కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల నూతన తహసీల్దార్‌గా భాధ్యతలు చేపట్టిన కరుణాకర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు తహసీల్దార్‌లు మండలంలోని రైతాంగ సమస్యలు వివరంచారు. స్పందించిన తహసీల్దార్ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుంటానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, జిల్లా సమితి సభ్యులు పావులూరి మల్లిఖార్జున రావు, పగిడిపల్లి ఏసు, కూచిపుడి రవి, మండల సహాయ కార్యదర్శి మార్గం శ్రీను, ఏఐకేఎస్ మండల అధ్యక్షులు దొబ్బల వెంగళరావు, కార్యదర్శి పదిమల వెంకటనర్సయ్య, వ్యకాస నాయకులు సింగారపు సత్యనారాయణ, గోగుల ఆది, కొల్లి రవి, కన్నెబోయిన నరసిహారావు, ఆవుల పుల్లారావు పాల్గొన్నారు.

# గంగసాని నవీన్ దంపతులకు డాక్టరేట్



**ప్రజాపక్షం/ఖమ్మం :** గంగసాని నవీన్ దంపతులు పిహెచ్‌డిని సోమవారం గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. గంగసాని నవీన్ విద్యా రంగంలో పిహెచ్‌డిని సాధించగా సతీమణి దొడ్డా సుజాత కామర్స్ విభాగంలో పిహెచ్‌డిని సాధించారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రతాపరెడ్డి చేతుల మీదుగా పట్టాను అందుకున్నారు. నవీన్ బోనకల్ మండలం బ్రాహ్మణ పల్లి గ్రామంలో జన్మించారు. పిహెచ్‌డి పట్టా సాధించిన నవీన్ దంపతులను పలువురు అభినందించారు.

# వాసిరెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** వాసిరెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. సోమవారం వాసిరెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని ఇందిరా నగర్, గోపాలపురం, కొత్తగూడెం ప్రాథమిక పాఠశాలలు, వెలుగుమట్ల వీధిబాలల పాఠశాలలో నోటు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సుబ్బారావు, వీరభద్రరావు లు మాట్లాడుతూ పేద విద్యార్థులకు ప్రతి యేటా నోటు పుస్తకాలను వాసిరెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ ఏడాది కూడా ఐదువేల పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు వారు తెలిపారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు వాసిరెడ్డి శంకర్‌రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు అనిల్ సహకారంతో విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, ఎరైజర్, షార్ప్‌నర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చావా మాధురి నారాయణరావు, హెచ్‌ఎంలు రోజ్‌లీనా, శ్రీనివాసరావు, విరిత, నర్మద, ఉపాధ్యాయులు బండి నాగేశ్వరరావు, సేవా సమితి సభ్యులు రామసీత, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, రాధాకృష్ణ, అర్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సేవలు అభినందనీయం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు మద్దినేని ప్రసాదరావు కమల ఆర్థిక సహకారంతో మ్యాక్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పార్మాస్యూటికల్ సైన్సెస్ నందు రెండవ సంవత్సరం చదువుతున్న వేగినాటి దీపికకు కాలేజీ ఫీజుకు సంబంధించిన రూ. 35వేల చెక్కును కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా దీపికకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డుకాకూడదని గొప్ప లక్ష్యంతో సేవలు అందిస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థను అభినందించారు. దీపిక కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఆర్థిక సాయం అందజేసిన మద్దినేని ప్రసాదరావు, కమలను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ కో ఆర్డినేటర్ యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి), సభ్యులు సిరిపురపు రమణారావు, కొంగర పురుషోత్తమ రావు, ఏపూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సభ్యులు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జులై తొమ్మిదిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంబంధించి ఆటో డ్రైవర్ల బంద్ గోడ పోస్టర్లను ఆవిష్కరించారు. సోమవారం ఖమ్మం బైపాస్ రోడ్డులోని సిపిఐ కార్యాలయంలో ఆటో యూనియన్ (ఏఐటియుసి) జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబోయిన మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష ఆటో యూనియన్‌ల సమావేశంలో ఏఐటియుసి నాయకులు బిజి క్లెమెంట్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకు వచ్చిన పని గంటలు పది గంటల జీవో 282 ను రద్దు చేయాలన్నారు. ఆటో డ్రైవర్లకు ఇస్తానన్న హామీ మేరకు తెలంగాణ ప్రభుత్వం రూ. 12 వేలు ఇవ్వాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ట్రాన్స్‌పోర్టు డ్రైవర్లకు పదేళ్ల జైలు శిక్ష, ఏడు లక్షల జరిమానా వంటి సెక్షన్లను రద్దు చేయాలని, టూ వీలర్ ద్వారా నడుస్తున్న రాపిడో, ఓలా, ఉబర్ వంటి సంస్థలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జులై తొమ్మిదిన జరిగే సార్వత్రిక సమ్మెలో ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొని బంద్‌ను విజయవంతం చేయాలన్నారు. అనంతరం సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకులు మైసా ఆంజనేయులు, మేకల వినోద్, సిఐటియు ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపేందర్, రాందాస్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జాకీర్‌బాయ్, బిఆర్‌టియు జిల్లా నాయకులు ఎస్‌కె సత్తార్, టియుసిఐ జిల్లా అధ్యక్షులు శ్రీను, లక్ష్మి నారాయణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బాలిన చలపతిరావు పిలుపునిచ్చారు. మండలం లోని అమ్మగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఖమ్మం పట్టణం కు చెందిన శ్రీకాంత్ రూ.20 వేల విలువైన నోటు పుస్తకాలను వితరణగా అందించారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో యంఈఓ మాట్లాడారు. ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. స్థానికులు తప్పకుండా సహకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించిన దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.వెంగళరావు, మాజీ సర్పంచ్ గండు సతీష్, ఉపాధ్యాయులు జ్యోతిర్మయి, పంచాయతీ కార్యదర్శి హరీష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



**ప్రజాపక్షం/పాల్వంచ :** కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసనగా ఈ నెల 9వ, తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ నుండి నటరాజ్ సెంటర్, శాస్త్రీ రోడ్, రాజీవ్ గాంధీ కూరగాయల మార్కెట్ మీదుగా బస్టాండ్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, దమ్మపేట సెంటర్‌కు చేరుకొని అనంతరం తిరిగి నటరాజ్ సెంటర్ కు చేరుకొంది. అనంతరం నాయకులు మాట్లాడుతూ ... కార్మికులు పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకొన్న కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాసి వేస్తున్నదని మండిపడ్డారు. కార్మికులకు వ్యతిరేకంగా, కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను తెస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటు పరం చేయటం నిలిపివేయాలని, కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన కార్మిక, రైతు వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో దేశ వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర నాయకులు బండి నాగేశ్వరరావు, నరహరి నాగేశ్వరరావు, శనిగరపు శ్రీనివాస్, ఇట్టి వెంకటరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, డి. సుధాకర్, నిమ్మల రాంబాబు, చెన్నయ్య, కే. శ్రీనివాసరావు, వై. వెంకటరామయ్య, శ్రీను నాయక్, ఐఎన్‌టియుసి నాయకులు ఎస్ఏ. జలీల్, రాంచందర్, సిఐటియు నాయకులు దొడ్డా రవికుమార్, తులసీరామ్, సత్య, టియుసిఐ నాయకులు గోనెల రమేష్, వేల్పుల రమేష్, కుంజా భాస్కర్, ఐఎఫ్‌టియు కే. వెంకటేశ్వర్లు, ఏఐటియుసి, ఐఎన్‌టియు, సిఐటియు,, పలు సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులను మోసం చేస్తే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/అశ్వాపురం:** బాధితులు ఎవరైనా ఉంటే న్యాయం చేయడమే మా శాఖ పరమైన ఉద్దేశ్యమని, వినియోగదారులను మోసం చేసి వారి దగ్గర డబ్బులు వసూలు చేసిన వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేసి బాధితులకు న్యాయం చేస్తామని మణుగూరు ఇంచార్జి ఏడి ఉమారావు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వాపురం మండలంలో గత రెండు రోజులుగా ప్రజాపక్షం దినపత్రికలో విద్యుత్ శాఖపై వస్తున్న కథనాలపై మాపై అధికారుల ఆదేశాల మేరకు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. బాధితుల దగ్గర డబ్బులు వసూలు చేసిన వ్యక్తి మా శాఖ విచారణలో బేతం రాము అని నిర్ధారణ అయ్యిందన్నారు. మాకు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని, మాకు వచ్చిన సమాచారం మేరకు అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, క్రిమినల్ కేసు నమోదు చేసి బాధితుల దగ్గర ఎంత డబ్బులు వసూలు చేశారనేది స్పష్టంగా ఆధారాలతో సహా సేకరిస్తామని, మా శాఖ తరపున వారికి కచ్చితంగా న్యాయం చేస్తామని అన్నారు. అదే విధంగా ప్రస్తుతం డివిజన్ మొత్తంలో ఆయన పేరు మీద ఉన్న కాంట్రాక్ట్‌లను రద్దు చేస్తున్నామని, ఇక మీదట ఈ శాఖలో వారి కుటుంబ సభ్యులు మీద కూడా ఎవరి మీద కాంట్రాక్ట్ ఇచ్చే ప్రసక్తే లేదని అన్నారు. ప్రస్తుతం మా దగ్గర ఉన్న ఒక బాధితురాలు రాము ద్వారా జరిగిన అన్యాయాన్ని చెప్పగా వారికి మా అధికారుల ఆదేశాల మేరకు వెంటనే న్యాయం చేశామని అన్నారు. వినియోగదారులు ఎవరైనా ఏ వ్యక్తికైనా ఏ కనెక్షన్ల అవసరం అయినా వారికి వారే మీ సేవ వద్దకు వెళ్లి డీడీలు తీసుకోవాలని తెలిపారు. మధ్యవర్తులు గానీ మా శాఖపరమైన ఉద్యోగులకు గానీ డబ్బులు ఇవ్వద్దని అన్నారు. కనెక్షన్ అవసర నిమిత్తం ఎట్టి పరిస్థితుల్లో కార్యాలయానికి వెళ్లి అధికారులను సంప్రదించాలని అన్నారు. మండల ప్రజలకు తెలియజేస్తూ ఇక నుండి రాము అనే వ్యక్తి మీ దగ్గర ఎటువంటి కనెక్షన్ల కోసమైన డబ్బులు వసూలు చేసిన మిమ్మల్ని అడిగిన మీరు ఇచ్చిన మా శాఖ ఎటువంటి బాధ్యత వహించదని తెలిపారు. మండలంలో ఇంకా ఈ బేతం రాము ద్వారా నష్టపోయిన వారు ఎవరైనా ఉంటే ధైర్యంగా కార్యాలయానికి వచ్చి వివరణ ఇవ్వాలని లేదా సమాచారాన్ని గోప్యంగా తెలియజేయాలని అంటే మండల విద్యుత్ శాఖలో కార్యాలయంలోని అధికారులకు ఎవరైనా ఫోన్ ద్వారా ఏడి 87124486074, ఏఈ 8712486068, ఫోర్‌మెన్ 8712486087, ఎల్ఐ 8712486088 నంబర్లను సంప్రదించాలని, లేదా ఒక తెల్లకాగితంపై లిఖితపూర్వకంగా ఆధారాలు మాకు ఇస్తే మీ గృహాలకు వచ్చి విచారణ జరిపి విచారణలో నిర్ధారణ జరిగితే శాఖ పరంగా అతనిపై కఠిన మైన చర్యలు తీసుకొని, క్రిమినల్ కేసు నమోదు చేసి శాఖపరంగా బాధితులకు న్యాయం చేస్తామని ప్రజలకు తెలిపారు.

బారులు తీరుతున్న.....

ప్రజాపక్షం కథనాన్ని చూసిన బాధితులు విలేఖరికి ఫోన్లు ద్వారా సమాచారం ఇచ్చి, అదే విధంగా విద్యుత్ శాఖ కార్యాలయానికి బాధితులు బారులు తీరుతున్నారు.

# ఆదివాసీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

**ప్రజాపక్షం/కరకగూడెం:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు సోమవారం కరకగూడెం పోలీసుల ఆధ్వర్యంలో రేగళ్ల, గుత్తికోయ గ్రామంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి.నరేందర్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ గ్రామంలో ప్రతి ఇంటిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనంతరం గ్రామస్తులందరితో సమావేశమై అక్కడ నివసించే చిన్న పిల్లలకు పలకలు, పుస్తకాలతో పాటు, మహిళలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. అదే విధంగా గ్రామంలోని యువతకు వాలీబాల్ కిట్లను కూడా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఓఎస్డి మాట్లాడుతూ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సారథ్యంలో ఆదివాసీ ప్రజలకు విద్య, వైద్యం, రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని, అదే విధంగా నిషేధిత మావోయిస్టులకు



ఎలాంటి సహాయ సహకారాలు అందించవద్దని గ్రామస్తులకు సూచించారు. గ్రామంలోని పొలం పనులకు వెళ్లే మహిళలకు వర్షాకాలం ఇబ్బంది కలగకుండా ప్లాస్టిక్ రైన్ కోట్స్ ను అందించారు. ఈ కార్యక్రమంలో ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, కరకగూడెం ఎస్సై పివిఎన్ రావు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

## - ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం హరితహారం వనమహోత్సవం కార్యక్రమాన్ని ఓ పండుగలా నిర్వహిస్తుందన్నారు. సోమవారం అశ్వారావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల, గురుకుల కళాశాలలో అటవీ, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో జరిగిన వనమహోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దానికి సంరక్షణ బాధ్యత తీసుకుంటే భవిష్యత్ తరాలకు ఆక్సిజన్ అందించగలమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా మొక్కల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సృజనాత్మక ప్లకార్డులు బాటిల్ గార్డెనింగ్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాల్వంచ డీఎఫ్ఎ కె.దామోదర్‌రెడ్డి, అశ్వారావుపేట, దమ్మపేట ఎఫ్ఆర్‌ఓలు మురళీ, శ్రీనివాసరావు, రెండు మండలాల క్షేత్రస్థాయి సిబ్బంది తహశీల్దార్ రామకృష్ణ, మండల పరిషత్ ప్రత్యే అధికారి ప్రదీప్, ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ నాగరాజు, ఎంఇఓ పొన్నగంటి ప్రసాదరావు, హెచ్‌ఎం హరిత, ముస్లిం మైనార్టీ గురుకులం కళాశాల ప్రిన్సిపాల్ అల్లు అనిత, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దరఖాస్తుల పరిశీలనకు చర్యలు చేపట్టండి



**ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం :** ప్రజావాణిలో వచ్చిన ప్రతీ దరఖాస్తును పరిశీలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. సోమవారం ఐడిఓసిలో నిర్వహించిన ప్రజావాణికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలు మూలల నుండి తరలొచ్చిన ప్రజల నుండి విన్నపాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందిన ప్రతి దరఖాస్తును ప్రత్యేక రిజిష్టర్‌లో నమోదు చేయాలన్నారు. పరిష్కారానికి నోచుకోని వాటిపై సమగ్ర నివేదికలు వీలైనంత త్వరగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలివ్వండి

## - ఐటిడిఏ పిఓకు సుజాతనగర్ మండలవాసుల వినతి



**ప్రజాపక్షం/భద్రాచలం :** రెండు దశాబ్దాలకు పైగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలివ్వాలని కోరుతూ ఐటిడిఏ పిఓ రాహుల్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ సుజాతనగర్ మండల నాయకులు బానోత్ అనీల్‌నాయక్ మాట్లాడుతూ ఆ మండల పరిధిలోని జామ్లు తండాలో చాలా మంది గిరిజన రైతులు పోడువ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, కానీ ఆ భూముల్లో సర్వే జరపకుండా వదిలేశారన్నారు. అధికారులు ఇప్పటికైనా సర్వే నిర్వహించి పట్టాలివ్వాలన్నారు. 2008లో ఆర్ఎఫ్ఆర్ పట్టాలు పొందిన గిరిజన రైతులు రెండోపంట పడించుకునేందుకు ఐటిడిఏ ద్వారా త్రిఫేస్ విద్యుత్ సదుపాయాన్ని కల్పించి బోర్లు వేయించాలన్నారు. కేవలం వ్యవసాయం మీదే ఆధారపడి కుటుంబాల పోషణ జరుగుతోందని, అధికారులు పట్టించుకోకుండా వదిలేస్తే గిరిజన రైతులు ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఐటిడిఏ పిఓ చొరవచూపి సర్వే చేయించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తండా వాసులు పలువురు పాల్గొన్నారు.

# పిహెచ్‌సిలో ఉన్న సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న సబ్ సెంటర్స్ నందు టీబీ ఎక్సరే, రక్త నమూనాలు, చిరు వ్యాధుల పరీక్షలు చేయుటకు ఐసీటీఎస్ వైద్య బృందం వస్తున్నారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ తనూజ అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ నేడు రావికంపాడు సబ్ సెంటర్ పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలందరికి రవికంపాడు గ్రామ పంచాయితీ నందు హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని, అదే విధంగా 9వ తేదీన తిప్పనపల్లి సబ్ సెంటర్ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలు కలిపి తిప్పనపల్లిలో నిర్వహిస్తున్నామని తెలిపారు. 10వ తేదీన తుంగారం సబ్ సెంటర్ పరిధిలో ఉన్న గ్రామాలన్నీ కలిపి తుంగారంలో నిర్వహిస్తున్నామని, 11వ తేదీన బెండాలపాడు గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న గ్రామాలన్నిటికి సబ్ సెంటర్ నందు హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నామని, 12వ తేదీన గానుగపాడు సబ్ సెంటర్ పరిధిలో ఉన్న గ్రామాలన్నీ సబ్ సెంటర్‌లోనే హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత



**ప్రజాపక్షం/కారేపల్లి:** తమతో పాటు చదువుకున్న స్నేహితుడు అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు 10వ తరగతి స్నేహితులు. కారేపల్లి మండల పరిధిలోని గుంపెల్లగూడెం గ్రామానికి చెందిన బాధావత్ వీరన్న(36)గత నెల 6న అనారోగ్యంతో మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న స్నేహితులు, తమతో పాటు మాదారం కెవి విద్యానికేతన్‌లో పదవ తరగతి వరకు చదువుకున్న స్నేహితులందరూ కలిసి రూ 1లక్ష3వేలు ఆర్థిక సహాయం అంది ంచారు. ఆ పైకాన్ని స్నేహితుడి భార్య కవిత పేరు మీద మాదారం ఎస్‌బిఐ నందు గ్రామ పెద్దల సమక్షంలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించారు. ఎన్నారై స్టూడెంట్స్ వడ్డే ఉపేందర్, ఉన్నం ఉపేందర్, ఉదయ్‌కుమార్, నాగండ్ల లక్ష్మణ్, స్పందన, రజిని, పావని, రమేష్, నరేష్, సత్యనారాయణ, సురేష్, లచ్చు, వీరు, బాలు, నాగేష్, చక్రం వీరన్న, గోవిందు, ఉమారావు, కోటేష్, డా రవి, కిషోర్, రఘు, బోడ రమేష్, రాంబాబు, రాజేష్, పోలీస్ రమేష్, సహాయం అందజేశారు.

# 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు ప్రతిఘటించాలని, పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అఖిలపక్షం పిలుపునిచ్చింది. సోమవారం అశ్వారావుపేట సయ్యద్ మియాజాని భవన్‌లో జరిగిన అఖిలపక్ష సమావేశంలో సిపిఐ నాయకులు వగెల అర్జున్‌రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల వలన కార్మిక జీవనాన్ని అస్తవ్యస్తంగా చేసేలా ఉన్నాయి. వాటిని రద్దు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అఖిపక్ష పార్టీలు, కార్మిక సంఘాల నేతలు సార్వత్రికలో అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు నూకవరపు విజయ్‌కాంత్, గోకినపల్లి ప్రభాకర్, పిట్టల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# 15 పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి




**-స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ద్వారా అభివృద్ధి పనులు చేపట్టాలి**
**-ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వారం రోజుల్లో పూర్తి చేయాలి**
**-మధిరలో జి ప్లస్2 విధానంలో ఇండ్ల నిర్మాణం**
**-ఇందిరమ్మ ఇండ్లు, విద్యాశాఖ తదితర వాటిపై కలెక్టర్ సమీక్ష**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జిల్లాలో 15 ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని దీనికి అవసరమైన పటిష్ట ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, విద్యాశాఖ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 15 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి పైలెట్ ప్రాజెక్టు క్రింద వాటిని సంపూర్ణంగా అభివృద్ధి చేయాలన్నారు. తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళితో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమం చేపట్టాలన్నారు. 15 ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని దీనికి అవసరమైన నిధులు ప్రత్యేకంగా ఎస్‌డిఎఫ్, సిఎస్‌ఆర్ నిధుల ద్వారా మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాలకు ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలన్నారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ద్వారా అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ప్రస్తుతం రూ. 12 కోట్లు సిఎస్‌ఆర్ నిధులతో పనులు ప్రారంభించాలన్నారు. మధిర పట్టణంలో జిప్లస్ 2 మోడల్‌లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. 13 ఎకరాల స్థలం గుర్తించామని అక్కడ 427 ఇండ్లు నిర్మించడానికి ప్రణాళికలు అందించాలన్నారు. గుడిసెల్లో ఉంటున్న పేదలను ఎంపిక చేసి ఇండ్ల మంజూరుకు మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఖమ్మం అర్బన్, సత్తుపల్లి, వైరా, పాలేరు అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో పెండింగ్ ఇండ్ల మంజూరు కోసం లబ్దిదారుల ఎంపిక బఫర్ జాబితాతో కలిపి సిద్ధం చేయాలన్నారు. ఇందిరా మహిళా డెయిరీ క్రింద అవసరమైన షెడ్స్ ఉపాధి హామీ క్రింద నిర్మించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జెడ్పి సిఈవో దీక్షారైనా, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

# పది గంటల పని విధానం జీవోను రద్దు చేయాలి

**-జీవో ప్రతులను రద్దు చేసిన కార్మిక సంఘాల నేతలు**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పది గంటలు పని చేయాలని విడుదల చేసిన జీవో 282ను వెంటనే రద్దు చేయాలని ఏఐటియుసి రాష్ట్ర నాయకులు శింగు నర్సింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అఖిల పక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జీవో ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నర్సింహారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులు రోజుకు పది గంటలు పని చేయాలని విడుదల చేసిన జీవోను వెంటనే రద్దు చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా తొమ్మిదిన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమ్మెలో బిఎంఎస్ మినహా ఏఐటియుసి సహా అన్ని కార్మిక సంఘాలు, కమ్యూనిస్టు, వామపక్ష పార్టీలు, ఇండియా కూటమి పార్టీలు బలపరుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు గాదె లక్ష్మి నారాయణ, మందా వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు కళ్యాణం వెంకటేశ్వర్లు, యర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి : పువ్వాళ్ళ

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవ రెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సమాయత్తం అవుతుందని ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. గత ప్రభుత్వ పదేళ్ల కాలంలో లాభాల్లో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో నేడు రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు పరుగులు పెడుతున్నాయన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను పార్టీశ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఏఐసిసి అధ్యక్షులు ఖార్గే ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహం గురించి చర్చించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే అన్ని మండలాల్లో సన్నాహాక సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, వెజండ్ల సాయికుమార్, ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, గజ్జెల్లి వెంకన్న, కొంటిముక్కుల నాగేశ్వరరావు, వడ్డె నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

**- ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ.8 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలని అఖిలభారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె సాహిద్, వరక అజిత్ డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థులు మధ్యలో చదువులు ఆపరాదనే ఉద్దేశ్యంతో ఉన్నత చదువుల కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. ఎంతో మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా ఉన్నత చదువులు చదువుతున్నారని, కానీ నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తోందన్నారు. అధికారాన్ని చేపట్టి ఇన్ని రోజులవుతున్నా ఇంత వరకు విద్యారంగ సమస్యలను పరిష్కరించలేదన్నారు. గత బిఆర్‌ఎస్ పాలనలో ప్రభుత్వ విద్య ఏ విధంగా కుంటుపడిందో ఇప్పుడు కూడా అదే జరుగుతోందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్దే పెట్టుకుని 16లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పెండింగ్ బిల్లులు విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. లేదంటే పోరాటాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.




# ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులు పరిష్కరిస్తాం



**ప్రజాపక్షం/పెనుబల్లి:** ప్రజావాణి లో వచ్చే దరఖాస్తులు పూర్తిగా పరిశీలించి తమ పరిధిలో ఉన్న వాటిని పరిష్కరించాలని తహశీల్దార్ యస్ వి నారాయణ మూర్తి మండల స్థాయి అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి నిర్వహించారు. 25 శాఖల నుండి అధికారులు, సిబ్బంది హాజరయ్యారని తెలిపారు. ఎక్కువగా భూములకు సంబంధించి దరఖాస్తులు అందాయని తెలిపారు. వర్షకాలం సీజన్ కావటంతో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి రైతులకు విత్తనాలు, ఎరువులు కొరత లేకుండా చూడాలన్నారు. విద్యుత్ సిబ్బంది గ్రామాల్లో విద్యుత్ వైర్లు, స్థంభాలు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇరిగేషన్ అధికారులు చెరువులు, గండి, కాలువల పట్ల శ్రద్ద వహించాలన్నారు. తమ పరిధిలో లేని సమస్య లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీఓ అన్నపూర్ణ, ఏఓ ప్రసాదరాజు, విద్యుత్ ఏఇ భుజంగరావు, వైద్యశాఖ నాగేశ్వరరావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్ జాబితాను పకడ్బందీగా నిర్వహించండి



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** ఓటర్ జాబితాను ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని పాలేరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాజేశ్వరి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఓటర్ జాబితాను పకడ్బందీగా నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఢిల్లీలో నిర్వహించిన అవగాహన సదస్సుకు తెలంగాణ రాష్ట్రంలో పలు జిల్లాల కలెక్టర్లతో పాటు ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి నవదీప్ పాల్గొన్నారని ఆమె తెలిపారు. ఓటర్ జాబితాలోఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పకడ్బందీగా ఓటర్ జాబితాను సిద్ధం చేసేందుకు బిఎల్ఓలకి జిల్లావ్యాప్తంగా అవగామన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. సోమవారం తిరుమలాయపాలెం రైతు వేదికలో మండల పరిధిలోని 32మందికి బిఎల్ఓలకు జరిగిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని బిఎల్ఓలకు పలు సూచనలు చేశారు. గతంలో చేసిన ఓటర్ జాబితాలో తప్పులు మళ్లీ పునరావృతం కాకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆమె తెలిపారు. మరో 32మంది బిఎల్ఓలకు బీరోలు రైతు వేదికలో మంగళవారం అవగాహన నిర్వహించబడుతుందని తహశీల్దార్ లూథర్‌విల్సన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సుధీర్, పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# పువ్వాళ్ళకు ఘన స్వాగతం



**ప్రజాపక్షం/వైరా:** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ స్థానిక సంస్థల ఎన్నికల గురించి జిల్లావ్యాప్తంగా మం డల కేంద్రాలు నుంచి గ్రామస్థాయిల్లో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ఖమ్మం జిల్లా కేంద్రం నుంచి భారీ కాన్వాయ్‌తో బయల్దేరారు. వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంనం దు కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికి హారతిచ్చి సన్మానం చేశారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్, ఎమ్మెల్సీ రాయల నాగేశ్వరరావు,పిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణతో కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని మీ యొక్క ఆధారాభిమానాలను సదా మీ సేవకుడిని నిరంతరం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ప్రజా సంక్షేమాల కోసం పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, పల్లపు కొండలు, ఫణితి శ్రీను, శీలం చంద్రశేఖర్‌రెడ్డి, గుడిపూడి సురేష్, దార్న రాజశేఖర్, బత్తుల శ్రీను, వీరంశెట్టి సీతారాములు, తోటకూర గోపి, తేళ్ళూరి వీరయ్య, ఆది ఆనందరావు, బండారు నాగరాజు, నారపోగు రవి, మెరుగు వెంకటి, దురిశెట్టి నర్సింహారావు, భూక్యా రాముడు, ముత్యాల కోటి, తోటకూర వీరబాబు, అమర్లపూడి ప్రభాస్, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కూతురిని హత్య చేసిన కేసులో ఇద్దరికి జీవిత ఖైదు

**ప్రజాపక్షం/ బోనకల్ :** వివాహేతర సంబంధంతో కూతురిని హత్య చేసిన ఘటనలో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ సత్తుపల్లి కోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరావు సోమవారం తీర్పు నిచ్చారు. ఖమ్మంజిల్లా బోనకల్ గ్రామానికి చెందిన పాలెపు సునీత తన మామ అయిన పాలెపు నర్సింహారావు తో అక్రమ సంబంధం పెట్టుకుంది. ఈ క్రమంలో 2022 ఫిబ్రవరి 8న ట్రాలీ డ్రైవర్ అయిన భర్త హరికృష్ణ బయటకు వెళ్లిన సమయంలో వీరిద్దరు కలిసి ఉండగా సునీత పెద్ద కుమార్తె చూసిందని ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలనే ఉద్దేశంతో మెడకు వైరు వేసి లాగారు. అనంతరం భర్తకు ఫోన్ చేసి పెద్ద కుమార్తె ఆరోగ్యం బాగా లేదని చెప్పి 108 వాహనంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె చనిపోయిందని వైద్యులు ధృవీకరించడంతో పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఆసుపత్రికి వచ్చిన తండ్రి హరికృష్ణ కుమార్తె మెడపై నల్లగా కమిలినట్లుగా ఉండడంతో బోనకల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు పాలెపు సునీత, నర్సింహారావు లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయమూర్తి నిందితులపై మోపిన నేరం రుజువు కావడంతో జీవిత ఖైదు విధిస్తూ తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ తరుపున అదనపు ప్రాసిక్యూటర్ మహ్మద్ ఎస్‌కె అబ్దుల్ పాషా వాదించారు. విచారణ అధికారులు సిఐ మురళి, ఎస్ఐ కవిత, కోర్టు కానిస్టేబుల్ అరవింద్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ శ్రీకాంత్ లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# సన్‌రైజ్ సంస్థ పెళ్లి కానుక

**ప్రజాపక్షం/ఖమ్మం :** సన్‌రైజ్ సంస్థ ఆధ్వర్యంలో పెళ్లికానుక అందించారు. వైరా మండలం పాలడుగు గ్రామంలో గద్దల లాలమ్మ నర్సింహారావు దంపతుల కుమార్తె రమ్య వివాహ సందర్భంగా ఆర్థిక సాయాన్ని సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి అందజేసింది. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు మాలతిదాస్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.